సామాన్యుడి ఆయుధం

# తెలంగాణ ప్రభ

శుక్రవారం, ఏప్రిల్ 12, 2024

డిజిటల్



# జైల్లోనే సీబీఐ ఎలా అరెస్ట్ చేస్తుంది?

2 లో

## కోర్టులో కవిత పిటిషన్

- తనను సీబీఐ అదుపులోకి తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ రౌస్ అవెన్యూ కోర్టులో కవిత పిటిషన్
- తనకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే అరెస్ట్ చేసిందన్న కవిత
- కవిత తరపున పిటిషన్ దాఖలు చేసిన న్యాయవాది మోహిత్ రావు
- తనకు ఈ కేసు గురించి తెలియదన్న డ్యూటీ జడ్జి

**నేడు రెగ్యులర్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని సూచన**

తీహార్ జైల్లో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న తనను సీబీఐ అదుపులోకి తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సీబీఐ తనకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే జైల్లో ఉన్న తనను ఎలా అరెస్ట్ చేసిందంటూ అందులో పేర్కొన్నారు. ఈ మేరకు కవిత తరపున న్యాయవాది మోహిత్ రావు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై అత్యవసరంగా విచారణ జరపాలని ఆయన కోర్టును కోరారు.

తెలంగాణ ప్రభ, ఢిల్లీ



# జ్యోతిబా ఫూలేకి ఘన నివాళి

భారతీయ తొలి సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు. గురువారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లోని బీసీ భవన్ లో పూలే జయంతి ని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

- తెలంగాణ ప్రభ, సిరిసిల్ల



# కేసీఆర్ ఎప్పుడైనా జైలుకు పోతాడు

- పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ మునిగిపోవడం ఖాయమని వ్యాఖ్య
- సూట్ కేసుల్లో పైసలు ఉన్న వెంకట్రామిరెడ్డికి టిక్కెట్ ఇచ్చారన్న రఘునందన్ రావు
- సిద్దిపేటలో హరీశ్ రావుకు వచ్చిన మెజార్టీని క్రాస్ చేస్తామని ధీమా

2 లో

**బీజేపీ మెదక్ అభ్యర్థి రఘునందన్ రావు**



## కేసీఆర్ ఎప్పుడైనా జైలుకు పోతాడు

### బీజేపీ మెదక్ అభ్యర్థి రఘునందన్ రావు

- పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ మునిగిపోవడం ఖాయమని వ్యాఖ్య
- సూట్ కేసుల్లో పైసలు ఉన్న వెంకట్రామిరెడ్డికి టిక్కెట్ ఇచ్చారన్న రఘునందన్ రావు
- సిద్దిపేటలో హరీశ్ రావుకు వచ్చిన మెజార్టీని క్రాస్ చేస్తామని ధీమా

**తెలంగాణ ప్రభ, మెదక్ :** మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎప్పుడైనా జైలుకు పోతాడని మెదక్ లోక్ సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. పదేళ్ల పాటు రాష్ట్రంలో జరిగిన అవినీతి, కుంభకోణాల్లో ఆయన పాత్ర కీలకమన్నారు. గురువారం మెదక్ పట్టణంలోని చిల్డ్రన్ పార్కులో బీజేపీ పార్లమెంట్ నియోజకవర్గ బూత్ అధ్యక్షుల సమావేశం జరిగిం ది. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పూర్తిగా మునిగిపోవడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ మునిగిపోతున్న టైటానిక్ పడవ వంటిదన్నారు. మెదక్ పార్లమెంట్ నుంచి జై తెలంగాణ అన్నవాళ్లకు బీఆర్ఎస్ టిక్కెట్ ఇవ్వలేదని విమర్శించారు. మెదక్‌లో తెలంగాణ వాదులు అభ్యర్థులుగా దొరకలేదా అని ప్రశ్నించారు. ప్రజలు ఓటేసి గెలిపించరని భావించిన బీఆర్ఎస్... సూట్‌కేసుల్లో పైసలు ఉన్న వెంకట్రామిరెడ్డికి టిక్కెట్ ఇచ్చిందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ కాళ్లు మొక్కి ఒక్కరూపాయి ఖర్చు లేకుండా వెంకట్రామిరెడ్డి ఎమ్మెల్సీ అయ్యారన్నారు. వరి వేస్తే ఉరి అన్న వెంకట్రామిరెడ్డి మెదక్‌కు వచ్చి రైతుల ఓట్లు ఎలా అడుగుతాడు? అని ప్రశ్నించారు.

ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ డబ్బులు పంచితే వారిని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. సిద్దిపేట నుంచి హరీశ్ రావును బీట్ చేసే స్థాయిలో ఓట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. తనకు ఒక్క ఓటు ఎక్కువొచ్చినా సిద్దిపేట నుంచి హరీశ్‌ను కరీంనగర్‌కు పంపిస్తానన్నారు. ముఖ్యమంత్రిగా ఉండి ఏం చేయవచ్చునో ఫోన్ ట్యాపింగ్ ద్వారా కేసీఆర్ చెప్పారని ఎద్దేవా చేశారు. నాలుగు పార్టీలు మారిన వ్యక్తికి కాంగ్రెస్ టికెట్ ఎలా ఇచ్చింది? అని నిలదీశారు. మెదక్‌లో బీజేపీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# జైల్లోనే సీబీఐ ఎలా అరెస్ట్ చేస్తుంది?

### కోర్టులో ఎమ్మెల్సీ కవిత పిటిషన్

- తనను సీబీఐ అదుపులోకి తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ రౌస్ అవెన్యూ కోర్టులో కవిత పిటిషన్
- తనకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే అరెస్ట్ చేసిందన్న ఎమ్మెల్సీ
- కవిత తరపున పిటిషన్ దాఖలు చేసిన న్యాయవాది మోహిత్ రావు
- తనకు ఈ కేసు గురించి తెలియదన్న డ్యూటీ జడ్జి
- నేడురెగ్యులర్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని సూచన

**తెలంగాణ ప్రభ, ఢిల్లీ :** తీహార్ జైల్లో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న తనను సీబీఐ అదుపులోకి తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సీబీఐ తనకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే జైల్లో ఉన్న తనను ఎలా అరెస్ట్ చేసిందంటూ అందులో పేర్కొన్నారు. ఈ మేరకు కవిత తరఫున న్యాయవాది మోహిత్ రావు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై అత్యవసరంగా విచారణ జరపాలని ఆయన కోర్టును కోరారు.



#### రిలీఫ్ ఇవ్వలేనన్న డ్యూటీ జడ్జి

ఈరోజు రంజాన్ కావడంతో డ్యూటీ జడ్జి మనోజ్ కుమార్ ఉన్నారు. కవిత తరఫున రాణా, మోహిత్ రావులు వాదనలు వినిపించారు. అయితే ఈ కేసు గురించి తనకు ఎలాంటి సమాచారం లేదని జడ్జి మనోజ్ కుమార్ పేర్కొన్నారు. తన ముందు ఢిల్లీ మద్యం కేసుకు సంబంధించిన విచారణ జరగలేదని తెలిపారు. కాబట్టి ఇందులో తాను ఎలాంటి రిలీఫ్ ఇవ్వలేనని స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం పది గంటలకు రెగ్యులర్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని సూచించారు. కాగా, కవితను గత నెల 15న ఈడీ హైదరాబాద్‌లోని ఆమె నివాసం నుంచి అరెస్ట్ చేశారు. ఢిల్లీ మద్యం కేసులో ఆమెను ఈడీ పది రోజుల పాటు విచారించింది. ఆ తర్వాత ఆమె తీహార్ జైల్లో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఇలాంటి సమయంలో సీబీఐ ఆమెను తమ కస్టడీలోకి తీసుకుంది.

# జైల్లో ఉన్న కవితను మళ్లీ అరెస్టు చేయడమేంటి?

### ఏమిటీ పీటీ వారెంట్?

- ఓ కేసులో జైలులో ఉన్నవారిని మరో కేసులో అరెస్టు చేసేందుకు వీలు కల్పించేదే పీటీ వారెంట్
- రెండో కేసుకు సంబంధించి మరో కోర్టు ఎదుట హాజరు
- రెండింట్లోనూ బెయిల్ వస్తేనే.. జైలు నుంచి బయటికి..

**తెలంగాణ ప్రభ, ఢిల్లీ :** ఢిల్లీ మద్యం విధానం కుంభకోణం కేసులో ఇప్పటికే అరెస్టయి.. తీహార్ జైలులో జ్యుడిషియల్ రిమాండ్ లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను.. తాజాగా సీబీఐ పీటీ వారెంట్ తో అరెస్టు చేసింది. మరి ఇప్పటికే అరెస్టయి జైలులో ఉన్న కవితను మళ్లీ అరెస్టు చేయడమేంటి? అసలు పీటీ వారెంట్ అంటే ఏమిటనే సందేహాలు ఉన్నాయా?.. వాటికి సమాధానాలివీ..

#### ప్రిజనర్ ట్రాన్సిట్ వారెంట్ — పీటీ వారెంట్..

ఏదైనా కేసులో ఇప్పటికే అరెస్టయి జైలులో ఉన్న నిందితులను... మరో కేసులో అరెస్టు చేసేందుకు, లేదా అదే వ్యవహారంపై విచారణ జరుపుతున్న మరో దర్యాప్తు సంస్థ అరెస్టు చేసేందుకు వీలు కల్పించేదే 'ప్రిజనర్ ట్రాన్సిట్ వారెంట్'. కోర్టు ఎవరినైనా జ్యుడిషియల్ రిమాండ్ కింద జైలుకు పంపినప్పుడు.. సదరు నిందితులు పూర్తిగా ఆ కోర్టు పర్యవేక్షణలోనే ఉన్నట్టు లెక్క. నిందితులు జైలులో ఉన్నా.. వారికి సంబంధించిన ఏ వ్యవహారమైనా వారిని రిమాండ్ కు పంపిన కోర్టు అనుమతితోనే చేయాల్సి ఉంటుంది.

ఆ నిందితులను వేరే కేసులో అరెస్టు చేయాల్సి వస్తే.. పోలీసులు సదరు కోర్టుకు వెళ్లి అనుమతి కోరుతారు. ఏ కేసులో, ఎందుకు అదుపులోకి తీసుకోవాల్సిన అవసరం ఉన్నదో వివరిస్తారు. 'ప్రిజనర్ ట్రాన్సిట్ వారంట్' ఇచ్చి ఆ నిందితులను తమకు అప్పగించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తారు. కోర్టు దీనికి ఓకే చెప్పి 'పీటీ వారంట్' జారీ చేస్తే.. దానిని తీసుకెళ్లి జైలు అధికారులకు చూపించి.. సదరు నిందితులను తమ అదుపులోకి తీసుకుంటారు. తాము దర్యాప్తు చేయాల్సిన ఆ మరో కేసుకు సంబంధించిన వివరాలను సదరు నిందితుల నుంచి తెలుసుకునే ప్రయత్నం చేస్తారు.

#### తిరిగి కోర్టులో హాజరు పర్చాల్సిందే..

పోలీసులు నిందితులను ట్రాన్సిట్ వారంట్ పై అరెస్టు చేసినా.. నిబంధనల ప్రకారం 24 గంటల లోగా తాము దర్యాప్తు చేస్తున్న ఆ మరో కేసుకు సంబంధించిన కోర్టులో హాజరుపర్చాల్సి ఉంటుంది. ఈ కోర్టు నిందితులకు జ్యుడిషియల్ రిమాండ్ విధిస్తే.. ఈ కోర్టు పరిధిలోని జైలుకు తరలించాల్సి ఉంటుంది. ఒకవేళ పోలీసు కస్టడీకి ఈ కోర్టు అనుమతి ఇస్తే.. ఆ గడువు వరకు పోలీసులు నిందితులను తీసుకెళ్లి వివరంగా ప్రశ్నించేందుకు అవకాశం ఉంటుంది.

#### రెండుచోట్లా బెయిల్ వస్తేనే బయటికి..

ఇలా పీటీ వారంట్ పై ఉన్న నిందితులకు.. అన్ని కేసుల్లో బెయిల్ వస్తేనే జైలు నుంచి విడుదల అవుతారు. లేకుంటే జైల్లోనే ఉండాల్సి వస్తుంది. ప్రస్తుతం కవితను తొలుత ఈడీ అరెస్టు చేసి.. రౌజ్ అవెన్యూ కోర్టులో హాజరుపర్చగా.. జ్యుడిషియల్ రిమాండ్ కింద తీహార్ జైలుకు పంపింది. ఇప్పుడు ఆమెను సీబీఐ పీటీ వారంట్ పై అరెస్టు చేయడంతో.. ఆమెను సీబీఐ ప్రత్యేక కోర్టు ఎదుట హాజరుపరుస్తారు. ఆ కోర్టు జ్యుడిషియల్ రిమాండ్ కింద ఏ జైలుకు పంపితే.. ఆ జైలుకు కవితను తరలిస్తారు. ఒకవేళ సీబీఐ కస్టడీకి ఇస్తే.. అధికారులు ఆమెను సీబీఐ కార్యాలయానికి తరలించి ప్రశ్నిస్తారు. ఒకవేళ కవితకు ఈడీ కోర్టు బెయిల్ ఇచ్చినా.. సీబీఐ అరెస్టు నేపథ్యంలో జైలులోనే ఉండాల్సి ఉంటుంది. సీబీఐ కోర్టు కూడా బెయిల్ ఇస్తేనే ఆమె బయటికి విడుదల అవుతారు.





తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాకాల శంకర్ గౌడ్ మాట్లాడారు. సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిబాపూలే అని అన్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులతో కలిసి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. - తెలంగాణ ప్రభ, సిరిసిల్ల

టీ బీసీ జేఏసీ, తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్ పూలే చిత్రపటానికి నివాళులర్పించారు.

- తెలంగాణ ప్రభ (కోరుట్ల)





కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల మహానాడు అధ్యక్షులు మిర్జాపూర్ చిన్నసాయన ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

- తెలంగాణ ప్రభ (కోటగిరి)

మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాల సాధనకై ఉద్యమిద్దామని ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ పిలుపునిచ్చారు. కోరుట్ల సి ప్రభాకర్ స్మారక గ్రంథాలయంలో గురువారం పూలే జయంతోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి నివాళులర్పించారు.

- తెలంగాణ ప్రభ (కోరుట్ల)



బాన్సువాడ లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ నాగం సాయిలు ఆధ్వర్యంలో పూలే జయంతిని నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

- తెలంగాణ ప్రభ (కోటగిరి.)





బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మ జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కేపీ వివేకానంద జ్యోతి రావ్ పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

- తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్)



జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్ష హనుమండ్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చేసిన సేవలను కొనియాడారు.

- తెలంగాణ ప్రభ ఎల్లారెడ్డిపేట



## ఘనంగా విటల్ జన్మదిన వేడుకలు

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విటల్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు హనుమాన్ నగర్ తన నివాసంలో మిత్రులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విట్టల్ ముదిరాజ్ మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా నన్ను ఆశీర్వదించడానికి వచ్చిన నా మిత్రులకు , శ్రేయోభిలాషులకు నాపై మీ ప్రేమ అభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మర్మముల మల్లేష్ మాదిగ శేర్ లింగంపల్లి బీసీ సంఘం సీనియర్ నాయకులు సుధాకర్, చందు, రామ్ చందర్, ఈశ్వర్ పాల్గొన్నారు.

# 3 ప్రైవేట్ నర్సింగ్ హోమ్ ప్రసూతి గదులు సీజ్

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సుమన్ మోహన్ రావు

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న 3 ప్రైవేట్ నర్సింగ్ హోమ్ ప్రసూతి గదులను



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సీజ్ చేయడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సుమన్ మోహన్ రావు తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 2023-24 సంవత్సరంలో 100శాతం ప్రసవాలు సిజేరియన్ ఆపరేషన్ల ద్వారా మాత్రమే నిర్వహించిన 3 ప్రైవేట్ నర్సింగ్ హోమ్ లేబర్ రూం లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సీజ్ చేశారు. 2023-24 సంవత్సరంలో 100శాతం సీజేరియన్ ఆపరేషన్ల ద్వారా మాత్రమే ప్రసవాలు నిర్వహించిన ప్రైవేటు నర్సింగ్ హోమ్ లను సీజ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారని, వారి ఆదేశాల ప్రకారం వేములవాడ లోని అమృత నర్సింగ్ హోమ్, వాసుదేవ ఆసుపత్రి, సిరిసిల్లలోని సరయు ఆసుపత్రులలో ప్రసూతి గదులను సీజ్ చేశామని అన్నారు. ఆస్పత్రి యాజమాన్యానికి నోటీసులు జారీ చేశామని, ప్రభుత్వం నుండి తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఈ ఆసుపత్రులలో ఎటువంటి ప్రసవాలు నిర్వహించడానికి వీలులేదని, సదరు ఆసుపత్రులలో ప్రసవాలు జరగవని వైద్యరోగ్య శాఖ అధికారి ఒక ప్రకటన లో తెలిపారు.







హత్నూర మండలంలోని ముస్లింలకు రంజాన్ సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గా, మసీదులలో ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లింలో ఒకరిఒక్కరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

- తెలంగాణ ప్రభ(నర్సాపూర్)

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మాహమ్మదీయ, ఖాదీమ్ జామే మసీద్ లతో పాటు రాచర్ల గొల్లపల్లి, బొప్పాపూర్, వెంకటాపూర్ నారాయణపూర్‌లోని మసీదుల వద్దా, ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు నమాజ్ చేశారు. ఈద్ ఉల్ ఫితర్ వేడుకల్లో చిన్నారులు, యువకులు, వృద్ధులు ఈద్గాలకు తరలివచ్చి ప్రత్యేక సామూహిక ప్రార్థనలు నిర్వహించారు.

- తెలంగాణ ప్రభ ఎల్లారెడ్డిపేట





రంజాన్ పురస్కరించుకుని గురువారం వర్ని మండలంలోని వడ్డేపల్లి శ్రీనివాస్ కాలనీ జాకోరా జలాల్పూర్ బడా పహాడ్ దర్గాల వద్ద మసీదుల్లో గ్రామాలలో గల ఈద్గాల వద్ద ముస్లిమ్ సోదరులు మత పెద్దల సమక్షం లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

- తెలంగాణ ప్రభ (వర్ని)

రంజాన్ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ రంగారెడ్డి నగర్ డివిజన్, గాంధీ నగర్ లోని ఈద్గా మహమ్మదీయ లో ముస్లిం సోదరులు నిర్వహించిన పవిత్ర రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్నారు. ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

- తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్)



రంజాన్ వేడుకల్లో భాగంగా తంగళ్ళపల్లి మండలం సారంపెల్లి గ్రామంలో గురువారం రంజాన్ పర్వదినం సందర్భంగా మైనార్టీ నాయకులు షేక్ అబూబకర్, మహమ్మద్ శంషోర్ వారి స్వగృహాలలో వారి కుటుంబ సభ్యులకు తంగళ్ళపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

- తెలంగాణ ప్రభ, (తంగళ్ళపల్లి)





కోటగిరి ఉమ్మడి మండలంలో రంజాన్ పండగను పురస్కరించుకొని ముస్లిం సోదరులు ఈద్గా వద్ద అధిక సంఖ్యలో పాల్గొని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఎజాజ్ ఖాన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రార్థనల అనంతరం హిందు, ముస్లింలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ చెప్పకున్నారు.

- తెలంగాణ ప్రభ (కోటగిరి)



తంగళ్లపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు, ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షులు మొహమ్మద్ హమీద్ నివాసంలో జరిగిన రంజాన్ వేడుకల్లో తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.

- తెలంగాణ ప్రభ, (తంగళ్ళపల్లి)



## రాష్ట్ర కిసాన్ కేత్ అధ్యక్షుడికి

# ఘనంగా సన్మానం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షాహిద్ హుస్సేన్ స్వగృహంలో రాష్ట్ర కిసాన్ కేత్ అధ్యక్షుడు అన్వేష్ రెడ్డికి మండల కాంగ్రెస్ పార్టీ తరఫున ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ ..ఆయన కోటగిరి ఉమ్మడి మండలానికి మొదటిసారిగా రావడంతో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి డెలిగేట్ ఎంపీటీసీ కొట్టం మనోహర్, మండల కిసాన్ కేత్ అధ్యక్షులు ఆనంద్, కప్ప గణేష్, బర్ల మధు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## నష్టపరిహారం చెల్లించాలి

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండలంలోని గ్రోమోర్ కార్యాలయంలో నకిలీ విత్తనాలు కొనుగోలు చేయడంతో గ్రోమోర్ కార్యాలయం వద్ద రైతులు ఆం దోళన చేపట్టారు. పంట పొట్ట దశకు రాకపోవడంతో సుమారు 150 మంది రైతులు నష్టపోయారని రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్ రెడ్డి దృష్టికి మండల కాంగ్రెస్ నా యకులు తీసుకుపోవడంతో గ్రోమోర్ తరుపున నష్ట పరిహారం చెల్లించే వరకు విత్తన కంపెనీ యజమానులకు వదిలే ప్రసక్తే లేదని అన్నారు. రైతులతో మాట్లాడి గ్రోమోర్ కార్యాలయ అధికారితో, సీడ్ కంపెనీ యజమానితో మాట్లాడి నష్టపరిహారం చెల్లించే విధంగా ప్రయత్నిస్తానాని అన్నారు. ఆయన వెంట ఎంపీటీసీ కొట్టం మనోహర్ మండల కిసాన్ కేత్ అధ్యక్షులు ఆనంద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షాహిద్ హుస్సేన్,కప్ప గణేష్, పార్టీ కార్యకర్తలు ఉన్నారు.





## ఆలయానికి భారీ విరాళం

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ విలీన గ్రామమైన యకీన్ పూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ మల్లికార్జున ఆలయ నిర్మాణానికి శ్రీ మల్లికార్జున ఆలయ నిర్మాణానికి గాగిలం శ్రీనివాస్ ఒక లక్ష భారీ విరాళాన్ని అందజేసి తన భక్తిని చాటుకున్నారు. గ్రామంలో ఎక్కడ ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరిగినా తన వంతుగా సహాయం అందజేసే గాగిలం శ్రీనివాస్ దంపతులను శ్రీ మల్లికార్జున ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీనివాస్ మాధవి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు మేడిపల్లి పెద్ద ముత్యంరెడ్డి, కాశిరెడ్డి మోహన్ రెడ్డి,కచ్చు రమేష్ చొప్పరి శంకర్, మామిడి మల్లేశం, గంగ మల్లయ్య, ఎనుగుల మల్లయ్య తదితరులున్నారు.

## ఆలయంలో ప్రత్యేక పూజలు

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల)** సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని బి.వై.నగర్ బంగారు మైసమ్మ ఆలయంలో బిఆర్ఎస్ నాయకులు దార్ల సందీప్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి హాజరైన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. సకల జనులను సౌఖ్యంగా చూడాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తోట ఆగయ్య తెలిపారు. బంగారు మైసమ్మ ఆలయం వద్ద ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం తో పాటు కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహించినట్లు దార్ల సందీప్ తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ దార్ల కీర్తన సందీప్ ,కౌన్సిలర్ అన్నారం శ్రీనివాస్, సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ భోద్దుల భాస్కర్ పాల్గొన్నారు.

